బీజేపీ ఓటమే లక్ష్యం...

- కేరళ స్ఫూర్తితో దేశవ్యాప్త ఐక్య ఉద్యమాలు
- పేదలకు సంక్షేమ పథకాలు వద్దన్న మోడీని గద్దె దింపాల్సిందే
- ఢిల్లీ కేంద్ర కార్యాలయ నిర్మాణానికి కేరళ ప్రజల విశేష ఆదరణ : బి వెంకట్

కొచ్చి : ఓ పక్క బడా కార్పొరేట్లకు వేల కోట్ల రూపాయలు రాయితీలిస్తూ.. మరోపక్క పేదల సంక్షేమ పథకాలే దేశాభివృద్ధికి ఆటంకమని ప్రచారం చేస్తున్న ప్రధానిని ఇంటికి సాగనంపే ఐక్య ఉద్యమాలను దేశవ్యాప్తంగా చేపడతామని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నారు. శ్రామిక ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రత్యామ్నాయ విధానాలను అమలు చేస్తున్న కేరళ వామపక్ష ప్రభుత్వం దేశానికి ఆదర్శమని చెప్పారు. ఢిల్లీలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం కేంద్ర కార్యాలయ నిర్మాణానికి కొచ్చిన్‌లో ప్రజల నుంచి విరాళాలు సేకరించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నిధి వసూళ్లలో ఆయన భాగస్వామి అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 25 వేల ప్రాథమిక యూనిట్లు కలిగిన కేరళ రాష్ట్రంలో 26 లక్షల సభ్యత్వం ఉన్నది. ప్రతి ప్రాథమిక యూనిట్ నుంచి రూ. 2000 వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ప్రతి సభ్యుడు నుంచి రూ.20కు తక్కువ కాకుండా ఆర్థిక సహాయాన్ని కోరుతున్నారు. ఆర్థిక వనరులతో పాటు వ్యవసాయ కార్మికుల ఇండ్లలో ఉన్న పాత వస్తువులను సేకరించాలని కేరళ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుకు అనూహ్యమైన స్పందన వచ్చింది. ప్రతి వ్యవసాయ కార్మికుల ఇండ్లలో ఉన్న పాత న్యూస్ పేపర్లు, మోటార్ సైకిళ్ళు, ఇనుప బీరువా లతోపాటు ఇతర వస్తువులను అందిస్తున్నారు. ఇవి అమ్మటం ద్వారా వచ్చిన నిధిని నుండి రూ. కోటికి ఢిల్లీ కేంద్ర కార్యాలయ నిర్మాణానికి అందిస్తామని కేరళ రాష్ట్ర కమిటీ ప్రకటించటం హర్షించదగిన విషయం అన్నారు. ఏ ఒక్క కుటుంబానికి ఆర్థిక భారం కాకుండా సభ్యులందరినీ భాగస్వామిని చేస్తూ ప్రజా ఉద్యమంగా నిధి సేకరణ చేస్తున్నారు.

జీ20 సమావేశాల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అభివృద్ధికి ఆటంకమని చెప్పడం పేదలపై దాడి చేయడమేనని విమర్శించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం , అటవీ హక్కుల చట్టం లను అమలు చేయకుండా నీరు గారిచే కుట్ర చేస్తున్నది అన్నారు. అట్టడుగు వర్గాల హక్కుల కోసం దేశవ్యాప్త ఐక్య ఉద్యమాలను నిర్వహించడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో నాఫ్స్కో రూ.700 కోట్ల పెట్టుబడి

మంత్రి కేటీఆర్‌తో సమావేశంలో సంస్థ ప్రతినిధుల వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యూఏఈ చెందిన సంస్థ నాఫ్స్కో రాష్ట్రంలో రూ.700 కోట్లతో అగ్నిమాపక సామాగ్రి తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్న ఆ సంస్థ కంపెనీ సీఈవో ఖాలిద్ అల్ ఖతిబ్ వెల్లడించారు. ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ దుబాయ్ పర్యటనలో భాగంగా సదరు కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ఖతీబ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్‌తో కలిసి అంతర్జాతీయ స్థాయి ఫైర్ సేఫ్టీ ట్రైనింగ్ అకాడమీ ని ఏర్పాటు చేసేందుకు సుముఖత వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో రూ.215 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్టు ప్రముఖ పోర్ట్ ఆపరేటర్ డీపీ వరల్డ్ గ్రూప్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు అనిల్ మెహతా, డీపీ వరల్డ్ ప్రాజెక్టు డెవలప్మెంట్ డైరెక్టర్ సాలుష్ శాస్త్రి వెల్లడించారు. దీనికి సంబంధించిన ప్రణాళిక ను మంత్రి సమక్షంలో వారు తెలిపారు. మంత్రి కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదేండ్లలో తీసుకొచ్చిన వ్యాపార అనుకూల విధానాలను వారికి వివరించారు. మలబూర్ గ్రూప్ సంస్థ చైర్మెన్ ఎంపీ అహ్మద్ రూ.125 కోట్ల పెట్టుబడి పెడతామనీ, రాష్ట్రంలో ఫర్నీచర్ తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. మొత్తంగా మంత్రి దుబాయ్ మొదటి రోజు పర్యటనలో ఆయా కంపెనీలు రూ.1,040 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. సిరిసిల్ల అక్వా క్లస్టర్‌లో పెట్టుబడులు పెట్టేందుకు లులూ గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఆ కంపెనీ పెట్టుబడులతో 500 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపింది. ఆ సంస్థ ఈ ప్రాంతం నుంచి రూ. 1,000 కోట్ల అక్వా ఉత్పత్తులను సేకరించనున్నట్టు వెల్లడించింది.

ఎడిటర్స్ గిల్డ్‌పై ఎఫ్ఐఆర్ రద్దు చేయండి

- డీయూజే డిమాండ్

న్యూఢిల్లీ : ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా (ఈజీఐ)కి వ్యతిరేకంగా మణిపూర్ పోలీసులు నమోదు చేసి న ఎఫ్ఐఆర్‌ను ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (డీయూజే) తీవ్రంగా ఖండిం చింది. ఈ ఎఫ్ఐఆర్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేర కు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. మణిపూర్‌లో సుమారు నాలుగు నెలల నుంచి కొనసాగుతున్న హింసాకాండపై ఈజీఐ నిజ నిర్ధారణ బృందం ఇటీవల 24 పేజీలతో కూడిన ఒక నివేదికను వెల్లడించింది. ఈ నివే దికను సవాల్ చేస్తూ ఒక స్థానిక సామాజిక కార్యకర్త చేసిన ఫిర్యాదు మేరకు ఈ ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు. ఈ బృందంలోని సభ్యులు సీమా గుహ, సంజయ్‌కపూర్, భరత్ భూషణ్‌తో పాటు ఇజిఐ అధ్యక్షులు సీమా ముస్తాఫాపై ఎఫ్ఐఆర్ నమోదయింది. తటస్థ నిపుణులతో కూడిన ఈజీఐ ఇచ్చిన నివేదిక పక్షపాతమని ఆరోపించడం అసంబద్ధమని డీయూజే ఖండించింది.

టిస్కాబ్‌కు అవార్డులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్‌కు అవార్డుల పంట పండింది. జాతీయ స్థాయిలో 2020-21 ఏడాదికిగానూ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకుకు ప్రథమ బహుమతి, 2021-22 సంవత్సరానికిగాను ద్వితీయ బహుమతితో పాటు సహకార శిక్షణ సంస్థల విభాగంల బ్యాంక్ శిక్షణ సంస్థకు 2020-21, 2021-22 సంవత్సరాలకు ప్రథమ బహుమతులను రాష్ట్ర సహకార బ్యాంకుల జాతీయ సమైక్య (ముంబై) ప్రకటించింది. అదే విధంగా దేశంలోని 351 జిల్లా సహకార బ్యాంకుల్లో కరీంనగర్ జిల్లా సహకార బ్యాంకుకు ఉత్తమ పురస్కారం, దేశంలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో చొప్పదండి సంఘానికి ప్రథమ బహుమతి లభించింది. తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులు ప్రెసిడెంట్ కొండూరు రవీందర్ రావు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నేతి మురళీధర్ నాయకత్వంలో ఉత్తమ సేవలు అందిస్తున్నామని ప్రజా సంబంధాల విభాగం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ తెలిపారు. అవార్డులను సెప్టెంబర్ 26న రాజస్థాన్ రాజధాని జైపూర్ ప్రదాన చేయనున్నట్టు ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు.

విమోచన దినోత్సవం ప్రభుత్వం ఆధ్వర్యంలోనే..

- కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ విమోచన దినోత్సవా (సెప్టెంబర్ 17)న్ని గత సంవత్సరం మాదిరిగానే సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. 'మేరీ మాటీ మేరా దేశ్ ' కార్యక్రమం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓవైసీకి భయపడే సీఎం కేసీఆర్ విమోచన దినోత్సవ కార్యక్రమాన్ని ప్రభుత్వం తరుపున అధికారికంగా నిర్వహించడం లేదని చెప్పారు. ఎన్నికల్లో గెలవక ముందు అధికారికంగా నిర్వహిస్తామంటూ ఆయన చెప్పారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారని విమర్శించారు. నైజాం నియంతృత్వం నుంచి విమోచనం జరిగిన రోజు ఉత్సవాలు జరుపుకోలేని దౌర్భాగ్య పరిస్థితిలో మనం ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ తెలంగాణ గడ్డపైనా జెండా ఎగురవేశారన్నారు. ఇప్పుడు 70 ఏళ్ల తరువాత తిరిగి కేంద్ర హోం మంత్రి అమిత్‌షా గత ఏడాది జెండా ఎగురేశారని గుర్తు చేశారు.

ZENOTECH LABORATORIES LTD

CIN: L27100TG1989PLC010122
Registered Office : Survey No. 250-252, Turkapally Village, Shamirpet Mandal, Hyderabad – 500 078, Telangana State
Website: www.zenotechlab.com Email id: info@zenotech.co.in

34వ వార్షిక సర్వసభ్య సమావేశం మరియు ఇ-ఓటింగ్ ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖచే జారీచేసిన సర్క్యులర్లతో చదవగల కంపెనీల చట్టం, 2013లోని అన్ని వర్తించు నియామాలను అనుసరించి **వీడియో కాన్ఫరెన్స్ ("వీసి")/ ఇతర ఆడియో విజువల్ మీన్స్ ("ఓఏవిఎం")** ద్వారా **శుక్రవారం, 29 సెప్టెంబర్, 2023న ఐఎస్టీ ఉ.10:30గం.లకు** కంపెనీ యొక్క సభ్యుల ముప్పై నాల్గవ (34వ) వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజియం) నిర్వహించబడును.

ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు వార్షిక రిపోర్టుతో సహా 34వ ఏజిఎం నోటీసును కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు వాటా బదిలీ ఏజెంట్, కెఫిన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ("ఆర్‌టిఏ")/ డిపాజిటరీస్‌తో ఇమెయిల్ అడ్రస్‌లను నమోదుచేసిన అట్టి సభ్యులందరికి 05 సెప్టెంబర్, 2023న ఎలక్ట్రానిక్ విధానంలో పంపబడినవి. ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు వార్షిక రిపోర్టుతోసహా 34వ ఏజిఎం నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.zenotechlab.com/Annual-Report/ వద్ద మరియు స్టాక్ ఏక్చేంజీల వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్: www.bseindia.com వద్ద ఏజియం కొరకు ఇ-ఓటింగ్ మరియు ఏజిఎం వద్ద వీసి/ఓఏవిఎం సదుపాయం మరియు ఇ-ఓటింగ్ కల్పించుట కొరకు కంపెనీచే నియమించ బడిన ఏజెన్సీగా నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ ("ఎన్ఎస్‌డిఎల్") యొక్క వెబ్‌సైట్: www. evoting.nsdl.com వద్ద కూడా అందుబాటులో ఉంటాయి.

కంపెనీ దీని సభ్యులకు ఏజియం నోటీసులో ఇచ్చినట్లు వ్యాపారాల పై వారి ఓటును ఎలక్ట్రానికల్లీ ("రిమోట్ ఇ-ఓటింగ్") ఓటు వేయుటకు సదుపాయాన్ని కల్పిస్తుంది. రిమోట్ ఇ-ఓటింగ్ కాలవ్యవధి **మంగళవారం, 26 సెప్టెంబర్, 2023న ఉ.09:00గం.లకు** ప్రారంభమై **మరియు గురువారం, 28 సెప్టెంబర్, 2023న సా.05:00గం.లకు** ముగించబడును. ఆ తరువాత ఓటింగ్ కొరకు ఎన్ఎస్‌డిఎల్ ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ నిలిపివేయబడుతుంది. ఈ కాలవ్యవధిలో, వాటాదారులు వారికి వర్తించు నట్లు లాగిన్ పద్ధతిని ఉపయోగించుటచే రిమోట్లీ వారి ఇ-ఓటును వినియోగించవచ్చును. వీసి/ ఓఏవిఎంచే ఏజిఎంలో పాల్గొనుటకు మరియు ఏజియం సమయంలో ఇ-ఓటింగ్, ఇ-ఓటింగ్ కొరకు వాటాదారులు లాగిన్ చేయవచ్చును, దీనికి దిగువవాటిని అనుసరించాలి: డిమాట్‌లో వాటాలను కలిగియున్న వ్యక్తిగత వాటాదారులు వారి డిపాజిటరీ పారిస్టిపెంట్ ద్వారా లాగింగ్ అవ్వడం ద్వారా లేదా ఎన్ఎస్‌డిఎల్ ఐడిఇఎఎస్ వసతి లేదా సిడిఎస్‌ఎల్ ఇజీఎస్ఐ/ఈసియెస్ట్ వసతి వ్వారా లాగిన్ కావచ్చును; భౌతిక రూపంలో వాటాలను కలిగియున్న వాటాదారులు మరియు వ్యక్తిగతంకాని వాటాదారులు వారి డిపిఐడి/ క్లయింట్ ఐడి లేదా ఫోలియో నెంబరు మరియు ఇవ్వబడిన వారి పాస్‌వర్డ్/పాన్/ఇ-ఓటింగ్ కోడ్/ సిక్స్టెన్స్ నెంబరును ఉపయోగించుటచే ఇ-ఓటింగ్ వెబ్‌సైట్: www.evoting.nsdl.com ద్వారా లాగిన్ కావచ్చును లేదా ఆర్‌టిఏ వారిని సంప్రదించండి. **వివరణాత్మక సూచనలు/ విధానం ఏజిఎం నోటీసులో ఇవ్వబడినవి.**

ఇ-ఓటింగ్ కొరకు కటాఫ్ తేది అనగా., **శుక్రవారం, 22 సెప్టెంబర్, 2023** నాటికి డిపాజిటరీస్‌చే నిర్వహించబడిన బెనిఫిషియల్ ఓనర్స్ రిజిస్టర్‌లో లేదా సభ్యుల రిజిస్టర్‌లో పేరు రికార్డు చేయబడిన వ్యక్తులు మాత్రమే ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఏజిఎం సమయంలో రిమోట్ఇ-ఓటింగ్/ ఓటింగ్‌కు అనుమతించ బడుదురు. సమావేశానికి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు వేసిన సభ్యులు సమావేశానికి హాజరవచ్చును కాని సమావేశంలో మళ్ళీ వారు ఓటువేయుటకు అనుమతించబడరు.

కంపెనీ యొక్క అర్‌టిఏ/ డిపాజిటరీలతో ఇమెయిల్ అడ్రస్‌లను నమోదుచేయని సభ్యులు, ఏజిఎం నోటీసులోగల నోట్స్‌నెక్షన్‌లో ఇవ్వబడిన దిగువ సూచనలచే లాగిన్ క్రెడెన్షియల్స్ జనరేట్ చేయ వచ్చును. అవే లాగిన్ క్రెడెన్షియల్స్‌ను వీసి/ఓఏవిఎం ద్వారా ఏజిఎం హాజరు కావడానికి సభ్యులు దీనికి ఉపయోగించుకోవచ్చును. నోటీసు పంపబడిన తరువాత కంపెనీ సభ్యుడైన మరియు కటాఫ్ తేదిఅనగా., **శుక్రవారం 22 సెప్టెంబర్, 2023** నాటికి కంపెనీ వాటాలు కలిగియున్న ఎవరైనా వ్యక్తి మరియు కంపెనీతో వారి పాన్ నెంబరును నమోదుచేయని einward.ris@kfintech.com వద్ద ఆర్‌టిఏ వారికి ప్రాతఫూర్వకంగా ఇ-ఓటింగ్ నిమిత్తం ఇ-ఓటింగ్ కోడ్‌ను పొందవచ్చును.

ఇ-ఓటింగ్ లేదా ఏజిఎంకు హాజరు కావడానికి సంబంధించి ఏవేని ప్రశ్నలు లేదా సమస్యల విషయంలో, evoting@nsdl.co.in కు సభ్యులు ఇమెయిల్ చేయవచ్చును లేదా 022-48867000 మరియు 022-24997000 పై కాల్ చేయండి. ఏజిఎం వద్ద రిమోట్ ఇ-ఓటింగ్ లేదా ఇ-ఓటింగ్ కొరకు వసతికి సంబంధించిన సాధకబాధకల విషయంలో దయచేసి సంప్రదించండి: మిస్ పల్లవి మహాత్రే, సీనియర్ మేనేజర్, ఎన్ఎస్‌డిఎల్, 4వ అంతస్తు, 'ఏ'వింగ్, ట్రేడ్ వరల్డ్, కమలామిల్స్ కాంపౌండ్, సేనాపతి బాపట్ మార్గ్, ల్యోయర్ ప్యారెల్, ముంబయి-400013, ఇమెయిల్: evoting@nsdl.co.in లేదా 022-4886 7000 మరియు 022-2499 7000 పై కాల్ చేయండి.

వాటాదారులకు ముఖ్యమైన సమచారం- కెవైసి వివరాల అప్‌డేషన్.

సెబీ సర్క్యులర్ నెం.SEBI/HO/MIRSD/MIRSD-PoD-1/P/CIR/2023/37, తేది.16 మార్చ్, 2023ను అనుసరించి అన్ని ప్రయోజనాలను పొందుటలో భాగంగా అర్‌టిఏతో వాటిని అప్‌డేట్‌చేయని వారు కెవైసి (పాన్, చిరునామా, మొబైల్ నెంబరు, ఇ-మెయిల్, బ్యాంకు ఖాతా వివరాలు) మరియు వాటాదారుల నామినేషన్ వివరాలను అప్‌డేట్ చేయడం తప్పనిసరి. దాని ప్రకారం, భౌతిక రూపంలో వాటాలను కలిగియున్న సభ్యులను కోరడమేమనగా కంపెనీ యొక్క అర్‌టిఏ: సెలెనియం టవర్ బి, ప్లాట్ నెం.31-32, గచ్చిబౌలి, ఫైనాన్సియల్ జిల్లా, నానక్‌రాంగూడ, హైదరాబాద్-500032, టెలి నెం.+91 406716 2222, ఫ్యాక్స్‌నెం.+91 402342 0814, ఇమెయిల్: einward.ris@kfintech.com వారికి నీర్దిత ఫారం ఐఎస్‌ఆర్-1 మరియు ఇతర సంబంధిత ఫారాలను సమర్పించుట ద్వారా వారి కెవైసి అప్‌డేట్ చేసుకోవాలి. నీర్దిత ఫారాలను సభ్యులు https://ris.kfintech.com వద్ద నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు మరియు www.zenotechlab.com/forms-for-shareholders/ వద్ద లభించును. డిమాట్ రూపంలో వాటాలను కలిగియున్న సభ్యులు వారి కెవైసి అప్‌డెట్ కొరకు వారి డిపాజిటరీ పార్టిసిపెంట్స్ (డిపి)కి చేరవేయవలెను. తదుపరిగా, కెవైసి పూర్తి అయిన వెంటనే వాటాదారుల అన్ని సేవల అభ్యర్థనలను ఆర్‌టిఏ అటెండ్ చేయును.

For **Zenotech Laboratories Limited**
సం/-
అబ్దుల్ గఫూర్ మహ్మద్
కంపెనీ సెక్రటరీ & కంప్లైన్స్ ఆఫీసర్
ఐసిఎస్ఐ మెంబర్‌షిప్ నెం.ఏ22331

ప్రదేశం: హైదరాబాద్
తేది: 05 సెప్టెంబర్, 2023

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

TATA

సంప్రదించు చిరునామా: 11వ అంతస్తు, టవర్ 'ఎ', పెనిన్‌సులా బిజినెస్ పార్క్, గణపత్రావ్ కదమ్ మార్గ్, లోయర్ పారెల్, ముంబయి-400 013, సంప్రదించాల్సిన నెంబర్లు : (022)- 66069383

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్,2002 ("యాక్ట్")లోని సెక్షన్ 13(2)తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్,2002("రూల్స్")లోని రూల్ 3 ప్రకారం

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్(టిసిహెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి పైన పేర్కొన్న యాక్ట్ ద్వారా మరియు సెక్షన్ 13(12) తో పాటు చదవదగిన రూల్ 3 ప్రకారం సంక్రమించిన ప్రత్యేక అధికారాలను వినియోగించుకొని ఇంతకుముందే సెక్షన్ 13(2) ప్రకారం దిగువ పేర్కొన్న రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులకు (అందరినీ కలుపుకొని ఏకీకృతంగా "అబ్లిగేటర్"గా రిఫర్ చేయాలి)/ చట్టబద్ధమైన వారసులు/చట్టబద్ధమైన ప్రతినిధులకు దిగువ పేర్కొన్నవారందరికీ నోటీసులో పేర్కొన్న విధంగా నోటీసు ముట్టిన తేదీ నుంచి 60రోజుల్లోపు బకాయులను తిరిగి చెల్లించాలని కోరుతూ డిమాండ్ నోటీసు పంపబడ జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు దిగువ పేర్కొనబడినవి. అబ్లిగేటర్స్/చట్టబద్ధమైన వారసులు/ చట్టబద్ధమైన ప్రతినిధులకు పంపిన రిజిస్టర్ కాపీల యొక్క ప్రతులను దిగువ పేర్కొన్న అధీకృత అధికారి యొక్క కార్యాలయం నుంచి అన్ని పనిదినాల్లో కార్యాలయ పని గంటల్లో పొందవచ్చునని తెలియజేయనైనది.

పైన పేర్కొన్న అంశాలకు అనుగుణంగా టిసిహెచ్‌ఎఫ్‌ఎల్‌కు బకాయి ఉన్న మొత్తాన్ని 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరుతూ మరోసారి అబ్లిగేటర్స్/చట్టబద్ధమైన వారసులు/ చట్టబద్ధమైన ప్రతినిధులకు సంబంధిత నోటీసుల ద్వారా దిగువ పేర్కొన్న మొత్తాన్ని దిగువ పేర్కొన్న వారు, వడ్డీతో పాటుగా సంబంధిత తేదీల్లోపు తిరిగి చెల్లించాలని కోరుతూ మరోసారి ప్రకటన జారీ చేయడమైనది. బకాయిలు తిరిగి చెల్లింపులకు సంబంధించిన తేదీలు/ బకాయిల రియలైజేషన్ , లోన్ అగ్రిమెంట్‌తో పాటుగా చదవదగిన మొత్తం మరియు అబ్లిగేటర్స్ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన డాక్యుమెంట్లు/ రైటింగ్స్ ఒకవేళ ఉన్నట్లయితే మరియు తదితరములు కాలమ్ 'డి'లో పేర్కొనబడినవి. పాంచిన రుణాలకు సంబంధించి సెక్యూరిటీలుగా దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను **టిసిహెచ్‌ఎఫ్‌ఎల్** వద్ద అబ్లిగేటర్స్ తనఖా పెట్టారని తెలియజేయనైనది.

లోన్ అకౌంట్ నెం.	అబ్లిగేటర్స్/ పేరు / చట్టబద్ధమైన వారసుడు(లు)/ చట్టబద్ధమైన ప్రతినిధి(ధులు)	దిగువ పేర్కొన్న తేదీ నాటికి బకాయి ఉన్న మొత్తం (రూ.లో)	డిమాండ్ నోటీసు తేదీ మరియు ఎన్‌పిఏ తేది
TCHHF0453 0001001000 57	శ్రీమతి పొడిశెట్టి గిరిజ (రుణగ్రహీత) శ్రీ పొడిశెట్టి వెంకటయ్య (సహ-రుణగ్రహీత)	**రూ.11,35,784/-** (రూపాయలు పదకొండు లక్షల ముప్పై ఐదు వేల ఏడు వందల ఎనభై నాలుగు మాత్రమే) **తేది:22-08-2023 నాటికి**	24.08.2023 & 03.06.2023

ఆస్తి యొక్క షెడ్యూల్: ఆస్తికి సంబంధించి ఓనెస్ ప్లాట్ నెం.6, విస్తీర్ణం 107. 1/2 చ.గ. లేదా 89.967చ.మీ. సర్వే నెం.411, ఖల్సా ఇబ్రహీంపట్నం గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం గ్రామ పంచాయతీ, ఎస్ఆర్ఓ ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా, సదరు ఆస్తి శ్రీమతి పొడిశెట్టి గిరిజ పేరిట ఉన్నది, దీని యొక్క రిజిస్ట్రర్ సేల్ డీడ్ నెం.5151/2011 మరియు **హద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ చేయబడిన ప్రాంతం, **తూర్పు:** ప్లాట్ నెం.5, **పడమర:** ప్లాట్ నెం.6 యొక్క భాగం

చెల్లింపు మరియు లేదా/పరిహార్థక తేదీనాటికి వెచ్చించిన ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥నవి సంబంధిత డిమాండ్ నోటీసుల్లో మరిన్ని ప్రత్యేకంగా చూపిన రేటుపై తదుపరి వడ్డీ, అదనపు వడ్డీతోసహా చెల్లించవలసిందిగా కోరబడినది. ఒకవేళ సదరు అబ్లిగేటర్లు పైన చూపినట్లు, టీసీహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లింపులుచేయులో విఫలం చెందిన విషయంలో, ఖర్చులు మరియు పరిణామాలతో పైన చెప్పిన బాధ్యులు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు పూర్తి బాధ్యతపై సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు వర్తించు రూల్స్ క్రింద పై సెక్యూర్డ్ అసెట్స్/ స్థిరాస్తులపై టీసీహెచ్‌ఎఫ్‌ఎల్ చర్యలు తీసుకొంటుంది.

సదరు అబ్లిగేటర్లు / చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధులు సదరు చట్టం క్రింద టీసీహెచ్‌ఎఫ్‌ఎల్ ప్రాతఫూర్వక అనుమతి లేనిదే అమ్మకం, లీజు లేదా ఇతర రూపాల ద్వారా పైన చెప్పిన సెక్యూర్డ్ అసెట్/ స్థిరాస్తుల(ల) బదిలీచేయులో సదరు చట్టం క్రింద నిషేధింపబడినారు. చట్టం లేదా రూల్స్ యొక్క నియమాలను ఉల్లంఘించుట లేదా ఉల్లంఘించుటకు ప్రేరేపించే ఎవరైనా వ్యక్తికి చట్టం క్రింద జైలుశిక్ష మరియు/ లేదా జరిమానా విధించబడు అవ్కాశాలు ఉంటాయి.

ప్రదేశం: ముంబయి
తేది:06-09-2023

సం/- అధీకృత అధికారి
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు

COUNTRY CONDO'S LIMITED

CIN: L63040TG1987PLC007811
Regd. Office : # 7-1-19/3, 1st Floor, I. S. R. Complex, Kundanbagh, Begumpet, Hyderabad – 500 016, Telangana, India
Ph: 91-40-66533618; Email: info@countrycondos.co.in
Website: www.countrycondos.co.in

36వ వార్షిక సర్వసభ్య సమావేశం, రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారం మరియు పుస్తక ముగింపు ప్రకటన

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క ముప్పై ఆరవ వార్షిక సర్వసభ్య సమావేశం ("36వ ఏజియం") 22, సెప్టెంబర్, 2023న మ. 2.00గం.లకు వీడియో కాన్ఫెరెన్సింగ్ (విసి)/ ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా (ఓఏవిఎం) ద్వారా ఏజిఎం నిర్వహించబడును.
2) 36వ ఏజియం ప్రకటన మరియు ఆర్థిక సం॥ 2022-23 కొరకు కంపెనీ యొక్క వార్షిక రిపోర్టు యొక్క ఎలక్ట్రానిక్ కాపీలను కంపెనీ/డిపాజిటరీ పార్టిసిపెంట్(లు)తో ఎవరి ఇమెయిల్ ఐడిలైతే రిజిస్ట్రరైనవో అట్టి సభ్యులందరికీ పంపించబడినవి. వాటి భౌతిక కాపీలను అనుమతించబడిన విధానాల్లో వారి రిజిస్ట్రర్డు చిరునామా వద్ద ఇతర సభ్యులందరికీ పంపబడినవి. 36వ ఏజియం ప్రకటన మరియు ఆర్థిక సం॥ 2022-23 కొరకు వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.countrycondos.co.in పై కూడా అందుబాటులో ఉంటాయి.
3) కటాఫ్ తేది అనగా 15,సెప్టెంబర్, 2023 నాటికి భౌతిక రూపంలో కాని లేదా డిమెటెరియలైజ్డ్ రూపంలో కాని వాటాలు కలిగియున్న సభ్యులు 36వ ఏజియం యొక్క నోటీసులో ఇచ్చినట్లుగా సాధారణ మరియు ప్రత్యేక వ్యాపారం(ల)పై సిడిఎస్ఎల్ యొక్క రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా, ఎలక్ట్రానిక్‌గా వారి ఓటును వేయవచ్చును మరియు సమావేశానికి హాజరగు సభ్యులకు ఓటింగ్ కొరకు బ్యాలెట్ పేపర్లను కంపెనీ సమకూర్చుతుంది. నోటీసు పంపించబడిన తరువాత కంపెనీ యొక్క సభ్యుడుగా మారిన ఎవరైనా, కంపెనీ యొక్క వెబ్‌సైట్ పై ఉంచబడిన "ఇన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఇ-ఓటింగ్"లో పేర్కొన్నట్లుగా లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును.

సభ్యులకు ఇందుమూలంగా తెలియజేయునది:
(ఎ) 36వ ఏజిఎంతో పాటుగా వార్షిక నివేదిక మరియు ఇతర డాక్యుమెంట్ల యొక్క ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌మిషన్ ప్రక్రియ 28,ఆగస్టు,2023 తేదీన పూర్తయింది.